ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 28.01.2025 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. "ఒడిశాలోని భువనేశ్వర్ లో 'ఉత్కర్ష్ ఒడిశా, మేక్ ఇన్ ఒడిషా' పేరిట ఏర్పాటు చేసిన రెండు రోజుల సదస్సును ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు లాంఛనంగా ప్రారంభించారు.
2. రైల్వే నెట్‌వర్క్ లో 23 వేల ట్రాక్ కిలోమీటర్లను ఆధునీకరించి, రైలు వేగాన్ని గంటకు 130 కిలోమీటర్ల వరకు పెంచడంతో భారతీయ రైల్వే ఒక ముఖ్యమైన మైలురాయిని అధిగమించింది.
3. భారత్-అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు నిబద్ధతతో కృషి చేస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటించారు.
4. ఉత్తరప్రదేశ్‌లోని బాగ్‌పత్‌లో - భగవాన్ ఆదినాథ్ 'నిర్వాణ లడ్డూ ఉత్సవం'లో తాత్కాలికంగా నిర్మించిన వేదిక కూలిపి , అనంతరం చోటు చేసుకున్న తొక్కిసలాటలో ఐదుగురు మరణించారు.

-------

## REV. V/C- MORN. PM- MAKE-IN ODISHA CONCLAVE

"ఒడిశాలోని భువనేశ్వర్ లో 'ఉత్కర్ష్ ఒడిశా, మేక్ ఇన్ ఒడిషా' పేరిట ఏర్పాటు చేసిన రెండు రోజుల సదస్సును ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు లాంఛనంగా ప్రారంభించారు. ఈ సదస్సు- పటిష్టమైన పారిశ్రామిక మౌలిక సదుపాయాలను సృష్టించడం, 2036 నాటికి ఆర్థిక

వ్యవస్థలో అగ్రగామిగా ఉన్న 5 రాష్ట్రాలలో ఒడిశాను ఒకటిగా చేర్చడం లక్ష్యంగా పెట్టుకుంది. ఉద్యోగాల కల్పన కూడా 3.5 లక్షలకు పెరుగుతుందని అంచనా వేయడంతో 5 లక్షల కోట్ల రూపాయల కంటే ఎక్కువ పెట్టుబడులను ఆకర్షించాలని ఒడిశా భావిస్తోంది. దౌత్య ప్రతినిధులు, పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలతో సహా పెద్ద సంఖ్యలో ప్రతినిధులు ఈ సదస్సులో పాల్గొంటారని భావిస్తున్నారు. 'ఉత్కర్ష్ ఒడిషా, మేక్ ఇన్ ఒడిషా 2025' వెబ్‌సైట్ ద్వారా దాదాపు 7 వేల మంది పరిశ్రమ ప్రతినిధులు తమ పేర్లను నమోదు చేసుకున్నారు. ఎల్‌ఎన్ మిట్టల్, కుమార్ మంగళం బిర్లా, అనిల్ అగర్వాల్, నవీన్ జిందాల్, సజ్జన్ జిందాల్, హితేష్ జోషి, టీవీ నరేంద్రన్, కరణ్ అదానీ వంటి పరిశ్రమ దిగ్గజాలు కూడా ఈ శిఖరాగ్ర సమావేశానికి హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో 100కి పైగా పెట్టుబడి అవగాహన ఒప్పందాలు కుదుర్చుకునే అవకాశం ఉంది.

ఒడిశా ముఖ్యమంత్రి మోహన్ చరణ్ మాఝీ ఈ సదస్సులో మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్రమోదీ తరచూ రాష్ట్రానికి వస్తున్నారని, రాష్ట్రానికి రావడం ఇది ఐదవసారి అని పేర్కొన్నారు. ఒడిశా కోసం ప్రధానమంత్రి ఎల్లప్పుడూ ముఖ్యమైన కార్యక్రమాలను తీసుకువస్తారని, ఈసారి చేసే ప్రకటన రాష్ట్ర అభివృద్ధిలో పెద్ద మార్పుకు దారితీస్తుందని అన్నారు.

**NSD**

## RAILWAYS TRACK UPGRADE

రైల్వే నెట్‌వర్క్ లో 23 వేల ట్రాక్ కిలోమీటర్లను ఆధునీకరించి రైలు వేగాన్ని గంటకు 130 కిలోమీటర్ల వరకు పెంచడంతో భారతీయ రైల్వే ఒక ముఖ్యమైన మైలురాయిని అధిగమించింది. అదనంగా గంటకు 110 కిలోమీటర్ల వరకు వేగాన్ని పెంచడం కోసం 54 వేలకు పైగా ట్రాక్ కిలోమీటర్లను ఆధునీకరించారు. దీంతో భారతీయ రైల్వేలు - వివిధ ప్రాంతాలకు ఏకరీతిన రైల్వే ట్రాక్ ను అనుసంధానం చేసినట్లయింది. ట్రాక్ మౌలిక సదుపాయాల ఆధునీకరణలో హై-స్పీడ్ కోసం - ట్రాక్‌లను పటిష్టం చేయడం, ఖచ్చితమైన

కమ్యూనికేషన్ కోసం అధునాతన సిగ్నలింగ్ వ్యవస్థను అమలు చేయడం, భద్రతను మెరుగుపరచడానికి, ప్రమాదాలను నివారించడానికి అపాయకర ప్రదేశాలలో ఫెన్సింగ్‌ను ఏర్పాటు చేయడం వంటివి ఉన్నాయి.

**NSD**

## JHARKHAND-UNION STEEL MINISTER

కేంద్ర ఉక్కుశాఖ మంత్రి హెచ్. డి. కుమారస్వామి బొకారాలో తన తొలి పర్యటన సందర్భంగా నిన్న బొకారో ఉక్కు కర్మాగారాన్ని సందర్శించారు. కేంద్ర మంత్రి ఝార్ఖండ్ లో రెండురోజుల అధికార పర్యటనలో ఉన్నారు. ఈ సందర్భంగా ఆయన కొత్త ఎయిర్ సపరేషన్ యూనిట్ కు ప్రారంభోత్సవం చేశారు. ఇందువల్ల కర్మాగారంలో ఉత్పాదక పెరుగుతుందని చెప్పారు. ఉక్కు కర్మాగారం విస్తరణకు మంత్రి పర్యటన చాలా ముఖ్యమైన చర్యగా భావిస్తున్నారు. ఈ సందర్శనలో మంత్రి కర్మాగారంలో అన్ని విభాగాలను నిశితంగా పరిశీలించారు. బొకారో ఉక్కు కర్మాగారం విస్తరణకు సంబంధించి – సీనియర్ అధికారులు, కార్మిక సంఘాల నాయకులతో మంత్రి సంభాషించనున్నారు. ఈరోజు ధన్ బాద్ లో సెయిల్ కి చెందిన ఛస్నాలా ప్రాజెక్టును కుమారస్వామి సందర్శిస్తారు.

- ఎన్ ఎస్ డి

## PM-US PREZ

భారత్ - అమెరికా వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ముందుకు తీసుకెళ్లేందుకు నిబద్ధతతో కృషి చేస్తామని ప్రధానమంత్రి నరేంద్రమోదీ, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ పునరుద్ఘాటించారు. రెండవసారి అమెరికా అధ్యక్షపీఠం అధిరోహించినందుకు మోదీ-ట్రంప్ కు అభినందనలు తెలిపారు. అనంతరం భారత్, అమెరికా దేశాలు పరస్పర ప్రయోజనకరమైన, విశ్వసనీయ భాగస్వామ్యానికి కట్టుబడి ఉన్నాయని మోదీ సామాజిక మాధ్యమం పోస్టులో పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం, ప్రపంచ శాంతి, శ్రేయస్సు, భద్రత కోసం రెండు దేశాలు కలిసి పని చేస్తాయని చెప్పారు. రెండు దేశాల మధ్య స్నేహం, వ్యూహాత్మక సంబంధాల గురించి

అమెరికా పర్యటనకు మోదీ వెళ్లే అంశంపై ఇరువురు నేతలు చర్చించినట్లు వైట్ హౌస్ ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఏడాది చివర్లో తొలిసారిగా క్వాడ్ లీడర్స్ సదస్సుకు భారత్ ఆతిథ్యం ఇవ్వనున్న సంగతి తెల్సిందే.

**NSD**

**IMD-WEATHER**

హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హర్యానాలో అక్కడక్కడా  తీవ్ర చలి పరిస్థితులు ఉంటాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. రానున్న 2-3 రోజులలో ఉత్తరప్రదేశ్, ఉత్తరాఖండ్, పంజాబ్, హర్యానా, చండీగఢ్, ఢిల్లీ, ఒడిశా, బీహార్, గంగానది పశ్చిమబెంగాల్‌లో రాత్రి, ఉదయం వేళల్లో  దట్టమైన పొగమంచు అలుముకునే అవకాశం ఉందని కూడా ఆ శాఖ తెలిపింది.

**NSD**

**REV. BAGPHAT - LADDU MAHOTSAV INCIDENT**

ఉత్తరప్రదేశ్‌లోని బాగ్‌పత్‌లో - భగవాన్ ఆదినాథ్ 'నిర్వాణ లడ్డూ ఉత్సవం'లో  తాత్కాలికంగా నిర్మించిన వేదిక కూలిపోయిన అనంతరం జరిగిన తొక్కిసలాటలో ఐదుగురు మరణించారు. 40 మందికి పైగా గాయపడ్డారు. మతపరమైన ఈ వేడుకలో పాల్గొనేందుకు భక్తులు వేదికపైకి ఎక్కినప్పుడు ఈ తోపులాట ఘటన చోటు చేసుకుంది.  బాగ్‌పత్ జిల్లా మేజిస్ట్రేట్ అస్మితా లాల్ గాయపడిన వారిని బరౌత్ పట్టణంలోని వివిధ ఆసుపత్రులకు చికిత్స నిమిత్తం తరలించినట్లు తెలియచేశారు. సహాయక చర్యలను వేగవంతం చేయాలని, క్షతగాత్రులకు సరైన చికిత్స అందించాలని ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.

\-  ఎన్ ఎస్ డి

**BADMINTON-THAILAND MASTERS**

థాయిలాండ్ మాస్టర్స్ 2025 బ్యాడ్మింటన్ టోర్నమెంట్ ఈరోజు బ్యాంకాక్‌లోని నిమిబుటర్ స్టేడియంలో ప్రారంభమవుతుంది.  ప్రపంచ మాజీ నం.1 కిడాంబి శ్రీకాంత్ ఈ రోజు జరిగే టోర్నీ

తొలి రౌండ్ పురుషుల సింగిల్స్ లో - ఇజ్రాయెల్‌కు చెందిన - డేనియల్ డుబోవెంకోతో తలపడతాడు. ఆయుష్ శెట్టి, తరుణ్ మన్నెపల్లి, శంకర్ సుబ్రమణియన్, సతీష్ కరుణాకరన్, మీరాబా మైస్నమ్, రిత్విక్ సంజీవి, మిథున్ మంజునాథ్ కూడా థాయ్‌లాండ్ మాస్టర్స్ పురుషుల సింగిల్స్ పోటీల్లో ఆడతారు. కాగా మహిళల సింగిల్స్ లో, తాన్యా హేమంత్ - మలేషియాకు చెందిన - సెల్వదురై కిసోనాతో తలపడతారు.

**NSD**

## SMRITI MANDHANA – AWARD

భారత ఓపెనర్ స్మృతి మంధాన ఐసీసీ మహిళా ఒకరోజు క్రికెట్ లో 'క్రికెటర్ ఆఫ్ ద ఇయర్‌గా ఎంపికయ్యారు. స్మృతి 2024లో కనబరచిన అత్యుత్తమ ప్రదర్శనకు గాను ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఒక క్యాలెండర్ సంవత్సరంలో మునుపెన్నడూ లేనంత ఎక్కువ పరుగులు చేసి, 13 ఇన్నింగ్స్ లలో 747 పరుగులు చేశారు. మహిళల విభాగంలో అత్యధిక పరుగులు సాధించిన క్రీడాకారిణులలో స్మృతి అగ్రస్థానంలో ఉన్నారు. స్మృతి మంధాన గతంలో కూడా 2018 , 2022లో ICC మహిళా క్రికెటర్ ఆఫ్ ది ఇయర్‌గా ఎంపికయ్యారు.

**- ఎస్ ఎస్ డి**

## CRICKET-IND VS ENG

గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లోని నిరంజన్ షా స్టేడియంలో జరిగే మూడవ టీ20 అంతర్జాతీయ పురుషుల క్రికెట్ మ్యాచ్ లో ఈరోజు భారత్, ఇంగ్లండ్ తో ఆడుతుంది. ఈ సాయంత్రం 7 గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని భారత జట్టు 2-సున్నాతో ఆధిక్యంలో ఉంది.

- ఎస్ ఎస్ డి

## PALESTINE- GAZA

ఉత్తర గాజా నుండి తరలి వెళ్ళిన పదివేల మంది పాలస్తీనియన్లు అంతర్జాతీయ రాయబారుల మధ్యవర్తిత్వంతో కుదిరిన సంధితో తిరిగి స్వదేశం రావడం ప్రారంభించారు. ఈ సందర్భంగా

నీరు, ఆహారం , వైద్య సామాగ్రి చాలా తక్కువగా ఉన్నందున తక్షణ మద్దతును అందించాలని మానవతా సహాయక బృందాలు కోరాయి. పాలస్తీనా ఎన్‌క్లేవ్‌కు మానవతా సహాయాన్ని అందించడానికి గాజా , ఈజిప్టు మధ్య రాఫా క్రాసింగ్‌లో సరిహద్దు సహాయ మిషన్‌ను మళ్లీ అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు యూరోపియన్ యూనియన్ తెలిపింది. ఇదిలా ఉండగా, మొదటి దశ సంధిలో విడుదల కానున్న 33 మంది బందీలలో ఎనిమిది మంది చనిపోయారని హమాస్ తన జాబితాలో చూపించిందని ఇజ్రాయెల్ ప్రకటించింది.

**PM ODISHA VISIT**

Prime Minister Narendra Modi inaugurated the 'Utkarsh Odisha, Make-in-Odisha Conclave' in Bhubaneswar today. 'Utkarsh Odisha' is a flagship Global Investment Summit hosted by the Odisha government, aimed at positioning the state as the anchor of the Purvodaya vision and a leading investment destination and industrial hub in India.Odisha aims to attract investments exceeding five lakh crore rupees through the two-day conclave, with job creation projected to rise by 3.5 lakh. The state is gearing up for a major industrial transformation, with the conclave focused on strengthening industrial infrastructure and positioning Odisha among the top five economic states in the country by 2036. More than 7,000 delegates, including envoys, investors, and industrialists from India and 12 other countries, are participating in the summit. Speaking at the conclave, Odisha Chief Minister Mohan Charan Majhi highlighted Prime Minister Modi's frequent visits to the state, noting that this was his fifth visit in the past seven months. He said the Prime Minister always brings significant initiatives for Odisha, adding that this time's announcement would lead to a major transformation in the state's development.

**REV. BAGPHAT - LADDU MAHOTSAV INCIDENT**

At least five people died and over 40 others were injured in a stampede following the collapse of a makeshift stage at the Bhagwan Adinath 'Nirvana Laddu Festival' in Uttar Pradesh's Baghpat today.

The incident occurred when devotees climbed onto the platform to participate in the religious ceremony, leading to chaos and panic at the site. Several devotees were reportedly injured in the commotion.

Baghpat District Magistrate Asmita Lal confirmed that five deaths had been reported so far, while 40 injured people had been rushed to different hospitals in Baraut town.

**(S/B- DM IN GNR MAIL)**

Rescue operations are underway. Chief Minister Yogi Adityanath has directed officials to expedite relief efforts and ensure proper treatment for the injured.

**RAILWAYS TRACK UPGRADE**

The Indian Railways has achieved a significant milestone by upgrading over 23,000 track kilometers of the rail network to support train speeds of up to 130 kilometers per hour. Additionally, more than 54 thousand track kilometers of tracks have been upgraded to support speeds up to 110 kmph. The Indian Railways said, this systematic enhancement ensures seamless connectivity across various regions and bolsters the overall operational efficiency of Railways.

The modernization of track infrastructure includes strengthening of tracks for high-speed operations, implementation of advanced signaling systems for precise communication, and, the installation of fencing at vulnerable locations to enhance security and mitigate risks. The Railway Ministry also stated a four percent rise in earnings between April and December of the current fiscal year.

**<<<>>> CB/ 0703**

**REV. V/C-** MORN. PM- MAKE-IN ODISHA CONCLAVE

***"Odisha hopes to attract investment exceeding 5 lakh crore rupees, with job creation projected to increase also by 3.5 lakh, after the two-day long 'Utkarsh Odisha, Make in Odisha' Conclave that is going to begin at Bhubaneswar this morning. In the past three editions of the Make-in-Odisha Conclave, Odisha never had the Prime Minister in attendance and it makes***

***the upcoming Conclave significantly noteworthy. Prime Minister Narendra Modi who will spend about 90 minutes in the Conclave is also scheduled to inaugurate the Make in Odisha exhibition that highlights achievements of the state in developing a vibrant industrial ecosystem. Odisha has geared up for a major industrial revolution as it is set to take a giant leap at the two-day mega business Conclave. The Conclave aims to create a strong industrial infrastructure and position Odisha among the top-5 economic states in the country by 2036. A large number of delegates including diplomatic envoys, investors and industrialists are expected to participate in the business conclave. Nearly 7500 industry representatives have registered their names through the website of the 'Utkarsh Odisha, Make in Odisha 2025' event. Industry stalwarts like LN Mittal, Kumar Mangalam Birla, Anil Agarwal, Naveen Jindal, Sajjan Jindal, Hitesh Joshi, TV Narendran, Karan Adani are also scheduled to attend the summit. More than 100 investment MoUs are likely to be signed at the event. PRAKASH DASH, AKASHVANI NEWS, BHUBANESWAR."***

**<><><>PRAKASH DASH/BHUBANESWAR/MAIL/0651**

**IMD-WEATHER**

India Meteorological Department (IMD) has forecast cold wave conditions at isolated places in Himachal Pradesh, Punjab, and Haryana today. The weather agency has also predicted dense fog conditions over Uttar Pradesh, Uttarakhand, Punjab, Haryana, Chandigarh, Delhi, Odisha, Bihar, and Gangetic West Bengal in the night and morning hours during the next 2-3 days.

According to the IMD, No significant changes are expected in minimum temperatures over most parts of the country during the next 24 hours.

**SAKLEN/0648**

**BADMINTON-THAILAND MASTERS**

The Thailand Masters 2025 badminton tournament begins today at the Nimibutr

Stadium in Bangkok. Former world No.1 Kidambi Srikanth will lead India’s charge at the tournament. He will face Daniil Dubovenko of Israel in the Men's Singles opening round.

Ayush Shetty, Tharun Mannepalli, Sankar Subramanian, Sathish Karunakaran, Meiraba Maisnam, Rithvik Sanjeevi and Mithun Manjunath are also a part of the men’s singles event at the Thailand Masters. In the women’s singles event, Tanya Hemanth will face Selvaduray Kisona of Malaysia in her round of 32 match while Rakshitha Ramraj and Shriyanshi Valishetty square off in an all-Indian opening round clash. The pair of Hariharan Amsakarunan and Ruban Kumar Rethinasabapathi is India’s highest-ranked entry in the men’s doubles at world No. 49. Kavipriya Selvam and Simran Singhi are India’s sole representatives in the women’s doubles event. Meanwhile, the mixed doubles section also comprises just one Indian entry - Rohan Kapoor and Ruthvika Gadde.

**SANYUKTA/VARIOUS SOURCES/0755**

**PM - US PREZ**

Prime Minister Narendra Modi spoke with US President Donald Trump yesterday and congratulated him on his historic second term. In a social media post, Mr Modi said India and US are committed to a mutually beneficial and trusted partnership. He said both nations will work together for the welfare of the people and towards global peace, prosperity, and security.

The two leaders discussed expanding and deepening cooperation, as well as a range of regional issues, including security in the Indo-Pacific, the Middle East, and Europe.

In a statement, the White House said the leaders also discussed plans for Prime Minister Narendra Modi to visit the United States, highlighting the strength of the friendship and strategic ties between the two nations. Both leaders reaffirmed their commitment to advancing the U.S.-India strategic partnership and the Indo-Pacific Quad partnership, with India set to host the Quad Leaders’ Summit for the first time later this year.

**<><>CB/09.51**